విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 27, ఫిబ్రవరి 2024 — 8 పేజీలు

ముమ్మరంగా యాంటీ రయట్ డ్రిల్ శిక్షణ

విశాలాంధ్ర :-కడప: రానున్న ఎన్నికలకు పోలీస్ శాఖ సిద్ధమవు తోంది. ఎలాంటి కఠిన పరిస్థితులైన ఎదుర్కొనేందుకు పోలీసులు సంసిద్ధత ను ప్రదర్శిస్తున్నా రు. ఇందులో భాగంగా జిల్లాలో ముమ్మరంగా యాంటీ -రయట్ డ్రిల్ శిక్షణ ముమ్మరంగా చేపట్టారు. ఈ శిక్షణలో పోలీస్ సిబ్బంది నూతనోత్సాహంతో పాల్గొం టూ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించు కుంటు న్నారు. రిఫ్రెషర్ కోర్స్ తో ఎలాంటి కఠిన పరిస్థితుల నైనా ఎదుర్కొనే ధీమా జిల్లా యస్పీ మాలో కల్పించారన్న సంతృప్తి వారిలో వ్యక్తం అవుతోంది. ఈ శిక్షణ లో బాగంగా నాలుగోరోజు సోమవారం సివిల్, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు శిక్షణను పరిశీలించి హాజరైన పోలీస్ సిబ్బంది స్పం దన ను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది స్పంది స్తూ జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఆలోచనా విధానా నికి తగ్గట్లుగా తాము మరింత మెరుగైన విధులు నిర్వ ర్తిం చేందుకు కార్యక్రమం దోహదపడుతుందని తెలిపా రు. సంఘ విద్రోహక శక్తుల వెన్నులో వణుకు పుట్టిం చేలా తాము సమర్థవం తంగా విధులు నిర్వర్తించేలా కీలకంగా పనిచేస్తుం దన్నారు. ఇలాంటి కోర్సు వల్ల తామంతా సమష్టిగా ఉన్నామన్న ధైర్యాన్నిస్తుందని వారు పేర్కొన్నారు.

రవాణా వ్యవస్థలో మేటి వైఎస్ఆర్ జిల్లా: కలెక్టర్

రూ. 20.35 కోట్ల కేంద్ర నిధులతో కడప రైల్వేస్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులకు శంఖుస్థాపన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప రైల్వేస్టేషన్‌తో పాటు.. జిల్లాలో రహదారి, విమానయాన సేవలు మరింత విస్తృతం కానున్నాయని, రవాణా వ్యవస్థలో వైఎస్ఆర్ జిల్లా మేటిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో.. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. దేశ వ్యాప్తంగా 554 అమృత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, దాదాపు 1,500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణ పనులకి శంఖుస్థాపనలు, నిర్మాణాలు పూర్తి చేసుకున్న మరికొన్నింటిని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంబందిత కేంద్ర మంత్రులతో కలిసి సోమవారం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ డివిజన్ పరిధిలోని 15 స్టేషన్లతో పాటు 24 రోడ్ అండర్ బ్రిడ్జిలకు, రూ. 20.35 కోట్ల కేంద్ర నిధులతో కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రధానమంత్రి -2లో

మద్దతు ధర అడిగితే ..

కాల్చి చంపుతారా..

రామరాజ్యం అంటూ రైతు వెన్ను విరుస్తున్న బిజెపి

నిరంకుశత్వ బిజెపి ప్రభుత్వానికి గోరి కట్టాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో- కడప : రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని రైతులు ఆందోళన చేస్తుంటే బిజెపి ప్రభుత్వం కర్కశంగా పోలీసుల ద్వారా రైతులను కాల్చి చంపుతుందని అన్నం పెట్టే రైతులను కాల్చి చంపటమే రామరాజ్యమా అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. ఈశ్వరయ్య ప్రశ్నించా రు. సోమవారం సిపిఐ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ఎద్దుల బండ్లు, వ్యవసాయ ట్రాక్టర్లు, రైతులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ఇప్పటివరకు కనీసం మద్దతు ధర కూడా ఇవ్వలేదన్నారు. దేశంలో వ్యవసాయం ఆదాయకరంగా లేక రైతులు అప్పుల బాధలతో లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు రైతులు రైతు కూలీల పొట్ట కొట్టేందుకు బిజెపి పెద్ద కుట్ర పన్నుతుందని అందులో భాగంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువస్తే వాటిని రద్దు చేయాలని ఢిల్లీలో రైతులు నిరవధిక పోరాటం చేసి రద్దు చేయించుకున్నా రన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పటిష్టంగా అమలు చేయాలని, డబ్ల్యూటీవో నుండి వైదొలగాలని, రైతులు రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న -2లో

మద్యపాన నిషేదంపై ..

మాటతప్పి, మడమతిప్పిన సీఎం జగన్



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతాను అన్న హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పాడని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మద్యం రేట్లను 3 రెట్లు పెంచి, జగన్ రెడ్డి. 57 నెలల నెలల పాలన లో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్లాడని తీవ్రస్థాయిలో ఆరోపించారు.నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని, అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారని, అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. నాసిరకం మద్యం,గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత శక్తిని కోల్పోయి, తల్లిదం డ్రులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. .రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకున్నారని ఉన్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారని, డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదని, అవినీతి కోసమే నగదు చెల్లింపులన్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుందన్నారు. కడప నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ , కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ మహిళా సంక్షేమం పై ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. అమ్మ ఒడి కొందరికి ఇస్తూ దానిని కూడా మద్యం ద్వారా తిరిగి ఇచ్చిన దానికి రెండింతలు రాబట్టుకుంటుందని చెప్పారు. నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి. చంద్రన్నేరావాలి అన్నారు.

ప్రతి పేదవానికి సంక్షేమాన్ని అందించిన సీఎం జగన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలోని ప్రతి పేదవానికి సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌కే దక్కు తుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 10, 11వ వార్డుల లో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడు తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాల ల్లో అందిస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రొద్దుటూరు లో కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పధఖాలు అమలు చేశామని అన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు రూ.150కోట్లతో శాశ్విత మంచీనిటి పథకాన్ని అందించామని పేర్కొన్నారు. రూ.53కోట్లతో మార్కెట్ అభివృద్ధి, అలాగే 5కోట్లతో బస్టాండ్ ఆధునీకరణ, రూ.53కోట్లతో రామేశ్వరం ఆర్టీపీపీ హైలెవెల్ బ్రిడ్జి ఏర్పాటుచేయడమే కాకుండా రూ.160కోట్లతో కాలువల ఆధునీకరణ, వెయ్యి కోట్లతో 24వేల మందికి ఇంటి పట్టాలు అందించిన ఘనత మా ప్రభుత్వానిదే అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఇంటి స్థలాన్ని ఇచ్చిన ధాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, 11వ వార్డు ఇంచార్జ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డిలతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మార్చి 3, 4, 5 తారీఖులలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని శెట్టిగుంట పి హెచ్ సి ఆరోగ్య విస్తరణాధికారి శివరామకృష్ణ పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్.కొండయ్య ఆదేశాల మేరకు సోమవారం ఎంపిడిఓ కార్యాలయం పైన సమావేశ హాలులో జరిగిన అంగన్ వాడి వర్కర్స్ కు, ఆసుపత్రి సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం 3 తేది పోలియో కేంద్రంలో, 4, 5 తారీఖులలో ఇంటింటికి వెళ్లి పరిశీలించి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మిదేవి, హెల్త్ సూపర్ వైజర్ కొండూ రు బాలకృష్ణంరాజు, ఆరోగ్య కార్యకర్త శివశంకర్ గౌడ్,అంగన్ వాడి కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - వల్లూరు : ఒక్క రూ పాయి అవినీతి లేకుం డా సంక్షేమ పథకాల ను అర్హత కలిగిన లబ్ధిదారులకు అందిం చి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారిధిగా పనిచేసిన వాలంటీర్ల సేవలు అభినందనీయమని కమలాపురం నియోజవర్గం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. సోమవా రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్ల సత్కార సభలో పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలు 5 మందికి సేవా రత్న 30000 రూపాయలు, 134 మందికి సేవా మిత్ర 15000 రూపాయలు,ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు ప్రభుత్వం అందించే సేవావజ్ర, సేవారత్న, సేవ మిత్రలను ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ చేతులమీదుగా దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి అవార్డులు, షీల్డ్ ప్రదానం చైశారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వెంకట సుబ్బయ్య ,రాష్ట్ర స్టేట్ యూత్ లీడర్ ఇందిరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీడీవో విజయ భాస్కర్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ శివకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, అధికారులు, మండల వైసీపీ నాయకులు, గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి, మండల ఎంపిటిసిలు, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందల లభించింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కాలనీలో కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ రేవతి, డాక్టర్ తనూష, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానంపై ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదన్నారు. ప్రతి యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వారు కోరారు. రక్తదానం మరొకరికి ప్రాణదానం అన్నారు. రక్తదానం చేసిన యువకులను వారు అభినందించారు.

ఎంపీడీవో కార్యాలయంలో వాలంటీర్లకు వందనం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాజంపేట నియోజక వర్గ శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ సేవలకు దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసిందని అన్నారు. ప్రజల వద్దకు పాలన అందించడం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థను నెలకొల్పి, సచివాలయాలకు, ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్ల వ్యవస్థను, తీసుకువచ్చి, వారధులుగా చేసి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. ప్రజలకు సేవ చేయడంలో ఉత్తమ సేవ కనపరచిన వాలంటీర్లను శాలువా కప్పి, ప్రశంసాపత్రం, మెడల్స్ తో సత్కరిస్తూ, అవార్డు గ్రహీతలకు అభినంద నలు తెలియజేసారు. అనంతరం ఉచిత ఆర్ఓఆర్ మంచినీటి ప్లాం ట్ ను ప్రారంభిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ టూరిజం డైరెక్టర్,జిల్లా ఉపా అధ్యక్షురాలు అజంత రాణి, మండల అధ్యక్షురాలు,రాజమ్మ జడ్పిటిసి, ఇస్మాయిల్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,మైనారిటీ నాయకులు రహీమ్ బాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఖలీమ్ భాషా, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్త లు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

యువమోర్చా కార్యవర్గ సభ్యుడిగా సునీల్

విశాలాంధ్ర-వేంపల్లె: భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా వేంపల్లి కి చెందిన నాగిశెట్టి సునీల్ కుమార్ గారిని నియమిస్తూ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ తెలియ చేసారు. కడప జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశి భూషన్ రెడ్డి, వేంపల్లి కి చెందిన నాయకులు తదితరులకు సునీల్ అభినం దనలు తెలి పారు. సునీల్ గారు మాట్లాడు తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలియచేస్తూ , తనకి బాధ్యత ఇచ్చినటువంటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రవాణా వ్యవస్థలో మేటి వైఎస్ఆర్ జిల్లా

(మొదటి పేజీ తరువాయి) వర్చువల్ విధానం ద్వారా శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక రైల్వే శుభం హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనిక దృక్పథం నుండి ప్రేరణ పొంది, ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. రైల్వే స్టేషన్లను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేసి విశేషమైన మార్పును తీసుకువచ్చేలా.. కేంద్ర రైల్వే శాఖ భారీ పరివర్తనకు నాంది పలికింది. "అమృత్ భారత్ స్టేషన్" పథకం కింద రైల్వే స్టేషన్లలో ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడమే కాకుండా.. వాటిని నగరాల్లో ప్రాధాన్యత గల కేంద్రాలుగా రూపొందించడానికి ప్రణాళికలు రూపొందిం చింది. ఈ నేపథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు రూ.3.141 కోట్ల మొత్తం వ్యయంతో 72 స్టేషన్ లను పునరాభివృద్ధి చేయడానికి 'అమృత్ స్టేషన్'లుగా గుర్తించడం జరిగిందన్నారు. అభివృద్ధి చెందుతున్న రైల్వే కూడలిగా.. ప్రాధాన్యతను సంతరించుకున్న కడప స్టేషన్ ను జిల్లా ప్రజల సౌకర్యార్థం దాదాపు రూ.20.35 కోట్ల వ్యయంతో "అమృత్ భారత్ స్కీమ్" కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా ఈ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారంతో పాటు ప్రయాణ ప్రాంగణంలో అధునాతన ట్రాఫిక్ నియంత్రణ సదుపాయాలు, వెయిటింగ్ రూములు, ప్రయాణికుల కు అనువుగా ఉండే సమాచార సూచికలు వంటి అనేక పబ్లిక్ సదుపాయాలను వృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. అభివృద్ధి పనుల అనంతరం కడప రైల్వే స్టేషన్ ఒక అపురూపమైన నూతన జవసత్వాలు సంతరించుకుని, అత్యుత్తమ శ్రేణి స్టేషన్ గా ప్రాముఖ్యత సంతరించు కోనుందన్నారు. వైఎస్ఆర్ జిల్లా ప్రజలకు కడప రైల్వేస్టేషన్ అధునాతన సదుపాయా లతోపాటు కడప విమానాశ్రయం కూడా... అధునాతన సౌకర్యాలను, విశిష్టమైన ఎయిర్ లైన్స్ సేవలను అందించనుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కడప విమానాశ్రయం అభివృద్ధిలో భాగంగా రూ. 215 కోట్లతో కొత్త టర్మినల్ ఏర్పాటు కు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగిందని.. మరో నెల రోజుల్లో అభివృద్ధి పనులకు శిలాఫలకం కూడా వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కడప ఆర్డీవో మధుసూదన్, సీనియర్ డివిజన్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) యూ. అక్కిరెడ్డి, ఏడి ఈఎన్ రాధాకృష్ణ, ఏడి ఎస్.టి.ఈ. కాత్యాయ కుమార్, చీఫ్ టిఐ ఉమర్ బాషా, డిఎంఓ డా. శ్రీనివాసులు, ఎస్.ఎం. శేఖర్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి, బిజెపి నేత సింగారెడ్డి రామచంద్రా రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - సుండుపల్లె : సుండుపల్లెలో ప్రతి సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్సు స్టాండ్ సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు సహకారంతో సుండుపల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగుతోందని మాజీ బిజెపి కిషన్ మచ్చ జనరల్ ఇన్చార్జి వెంకటరామరాజు పేర్కొన్నారు. నెలలో నాలుగు సోమవారాలు ఏర్పటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమలో బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షులు గొద్దిండ్ల శ్రీనివాసులు బీజేవైఎం మండల నాయకులు సిద్దేశ్వర మండల బిజెపి నాయకులు కే యుగంధర్ రాజు గ్రామ నాయకులు ఎస్ వెంకటరామరాజు మరియు మండల గ్రామ నాయకులు హాజరు కావడం జరిగినది.

ఉచిత శుద్ధి తాగునీటి కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - సుండుపల్లి : పింఛ కురవపల్లిలో ఉచిత ఆర్వో ప్లాంట్లను సోమవారం రాజంపేట శాసన సభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి సౌలభ్యం కొరకు, ప్రజల దాహం తీర్చడానికి పించా కురవపల్లి, సుండుపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత ఆర్వో ప్లాంట్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉచితంగా త్రాగు నీరు తీసుకుని వెళ్ళచ్చుని, ఎండాకాలం దాహం తీర్చడానికి శుద్ధి చేయబడిన నీరు ఎంతో ఉపయోగపడుతుందని, మంచినీటిని ఆయా గ్రామల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ రామస్వామి రెడ్డి,జడ్పిటిసి ఇస్మాయిల్,ఎంపిటిసి నాగ రాజు, సింగల్ విండో అధ్యక్షులు మధు సూదన్ రెడ్డి, సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర అడిగితే కాల్చి చంపుతారా..

(మొదటి పేజీ తరువాయి) నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యంత కర్కశంగా జనరల్ డయ్యార్ లాగా వ్యవహరిస్తూ రైతులను కాల్చి చంపిందని అత్యంత కిరాతకమైన ప్రభుత్వం బిజెపి అన్నారు. ఇటువంటి నిరంకుశత్వ కిరాతకమైన బిజెపి ప్రభుత్వాన్ని రైతులు ఓడించక తప్పదన్నారు. భూమిని దున్నే కొండలను బండలను పగలగొట్టి చదును చేసి పంటలు పండించే రైతులకు ఓటు ద్వారా బిజెపిని పడగొట్టడం పెద్ద విషయం కాదన్నారు. గతంలో మూడు వ్యవసాయ చట్టాలకు మద్దతు పలికిన వైసిపి టిడిపి ఎంపీలు పొరపాటు అయిందని చెప్పారు. ఇప్పుడు మాత్రం రైతులను కాల్చి చంపుతుంటే నోర్లను కాషాయ దారాలతో కుర్చున్నారన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి, పవన్‌కళ్యాణ్ ముగ్గురు ఢిల్లీ పోయి బిజెపికి కట్టు బానిసలుగా ఉన్నారన్నారు. వీళ్ళా మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది...? అవినీతి అక్రమ కేసులకు భయపడి బిజెపితో ఒకరు ప్రత్యక్షంగా మరొకరు పరోక్షంగా పొత్తు పెట్టుకున్నారని ఈ అనైతిక పొత్తు రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తుందన్నారు. దేశం బాగుండాలంటే రైతు బాగుండాలంటే బిజెపిని గద్దె దింపాలన్నారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్ర ప్రయోజనాలను రైతు ప్రయోజనాలను దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో, ప్రభుత్వ విధానాల వల్ల రైతు ఆత్మహత్యలను ప్రతిబింబిస్తూ మెడకు ఉరితాళ్లతో వినూతన నిరసన తెలుపుతూ ప్రదర్శన నిర్వహించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య ట్రాక్టరు, ఎద్దులబండి తోలి కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ, మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం దస్తగిరి రెడ్డి, బాబు బాయ్, జాకీర్, సుబ్బరాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకటశివ, బషీరున్నిసా, సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, పి.చంద్రశేఖర్, పి.సుబ్బరాయుడు, కేసి బాదుల్లా, శ్రీరాములు, గంగా సురేష్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పి.భాస్కర్, టి.మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జి. మద్దిలేటి, వెంకట్ రాములు, వలరాజు, నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, వరప్రసాద్, ఇమ్మానుయేల్, ఆర్. బాబు, చంద్రశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, హరి, బాల చంద్రయ్య, రామ్మోహన్ రెడ్డి, రామాంజనేయులు, రామ్మూర్తి, చంద్ర, అరుణ్, తేజ, సంజీవ్, నాగార్జున పాల్గొన్నారు.

మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్ :టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నికల ముందు పాద యాత్రలో మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్నా జగన్మోహన్ రెడ్డి మాట మార్చారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం రద్దు చేయకపోగా 4లక్షల బెల్ట్ షాపులు, మొబైల్ షాపులు నడుపుతూ ప్రజల రక్తపు మాంసాలతో చెలగాటం ఆడుతుందన్నారు . మద్యం షాపులో నగదు లావాదేవీలు జరుగుతున్నాయని, డిజిటల్ పేమెంట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈ నాసిరకం మద్యం, గంజాయి బారిన పడ్డ యువత నిర్వీర్యం అవుతుందని, క్రైమ్, అత్యాచారాలు పెరిగాయాన్నారు. రాబోవు 15 సంవత్సరాలు పాటు మద్యం షాపుల ఆదాయం మీద 40 వేల కోట్లు అప్పు తెచ్చి ప్రజల భవిష్యత్తుతో చలగాటం ఆడుతుందన్నారు. ఈ నాశిరకం మద్యం పోవాలంటే, మహిళల మాంగళ్యం కాపాడుకోవాలంటే వైసీపీ ప్రభుత్వం పోవాలి - టీడీపీ ప్రభుత్వం రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, చాంద్ బాషా, ఉప సర్పంచ్ వేంపల్లి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

విశాలాంధ్ర -కడప కార్పొరేషన్ : స్థానిక రవీంద్ర నగర్లో ఉన్న యు.యస్. మహాల్ (కళ్యాణ మండపము) లో జరిగిన రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో విశాఖ పట్నంకు చెందిన భాస్కరావు చాంపియన్ ఆఫ్ ది చాంపియన్స్‌గా నిలిచి మిస్టర్ ఆంధ్ర టైటిల్‌ను కైవసం చేసుకొన్నారని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె నాగేష్, షేక్ యూనుస్ బాష తెలిపారు. రసవత్తరంగా జరిగిన పోటీలలో చాంపియన్ ఆఫ్ ది చాంపియన్స్ రన్నరప్‌గా జి విజయనగరం కు చెందిన కిషోర్ నిలిచారు. కాగా బెస్ట్ పోసర్ కడపకు చెందిన మెహరాజ్ నిలవడం విశేషమన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 300 మంది బాడీ బిల్డర్లు పాల్గొన ఈ పోటీలను పెద సంఖ్యలో ప్రేక్షకులు వీక్షించారన్నారు. 15 క్యాటగిరిలలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలలో రాష్ట్ర స్థాయిలోనే మెట్ట మొదటిసారి 7 బహుమతులను నగదు రూపంలో చెల్లించామన్నారు. అలాగే మిస్టర్ ఆంధ్ర, రన్నరప్, బెస్ట్ పోసర్ సాధించిన వారికి అధిక మొత్తంలో క్యాష్ అవార్డు అందజేశామన్నారు. అలరించిన మోడలింగ్ బాడీ బిల్డింగ్ పోటీలకు అదనంగా నిర్వహించిన మోడలింగ్ పోటీలు ఏంతగానో ఆకటుకొన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 30 డివిజన్ కార్పొరేటర్ యస్.యం.డి షఫి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు దేవిరెడ్డి అదిత్య, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్, జనవికాస్ తాహీర్, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మెన్ ఇ.వై. కుమార్, కోశాధికారి పి. రమేష్, మహిళ అధ్యక్షురాలు సీమా, అసోసియేట్ అధ్యక్షులు శివప్రసాద్, ఐబియఫ్ రెఫరీలు సత్య, సోని పాల్గొన్నారు.

శ్రీ కొత్తపురమ్మ దేవస్థానము ధ్వజస్తంభ ప్రతిష్ట

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం పెద్ద బలిజపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కొత్తపురమ్మ,ఇరుగులమ్మ, మూలకాలయల్లమ్మ దేవస్థానములో గ్రామస్థుల సహకారంతో ధ్వజస్తంభ ప్రతిష్ట దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామపెద్దలు భక్తిశ్రద్ధలతో పెద్దబలిజపల్లె, గుట్టకాడబలిజపల్లె, మలక్కగారిపల్లె, ఏటి గడ్డరాచపల్లె, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుండి ప్రతేక పూజలు,హెూమాల తోపాటు గణపతి పూజ, స్వస్తివాచనము, కలశస్థాపన, నవగ్రహపూజ, గర్తపూజ, అమ్మవారికి అభిషేకములు, ధ్వజస్తంభ ప్రతిష్టించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఇంటర్ పరీక్ష పేపర్ పోలీస్ స్టేషన్లో భద్రం

విశాలాంధ్ర- రామాపురం : మార్చి ఒకటి నుంచి 18 వరకు జరగబోవు ఇంటర్మీడియట్ మొదటి. రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పత్రాలను పార్ట్ 2 సెట్ ప్రశ్నిపత్రాలను సోమవారం రామాపురం పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు ఆర్ ఓ రఘురామయ్య. చీప్ సూపర్డెంట్ ఆఫీసర్ ఎస్ కే యం డి అప్రోచ్ బేగం. డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తెలిపారు. రామపురం మండలంలో ఆదర్శ పాఠశాలలో 428 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, లక్కిరెడ్డిపల్లి జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ఈ సెంటర్ నందు మొదటి రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం:లిడ్‌క్యాప్ చైర్మన్

విశాలాంధ్ర - బద్వేలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మెన్ కాకుమాను రాజశేఖర్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని చర్మకార సంఘాలను మంగళవారం సందర్శించారు. బద్వేలు మండలం చెన్నంపల్లె రెవెన్యూ పొలం సర్వే నెం 1580/బి లోనీ 3-64సెంట్లు లిడ్ క్యాప్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం, బాబు జగజీవన్ రామ్ విగ్రహంకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి చర్మకారులు, నాయకులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అందరూ కలిసి ర్యాలీగా ఎన్జీవో హెూం సమావేశ మందిరానికి చేరుకున్నారు. ఎన్‌జీఓహెూమ్‌లో చర్మకారుల సమావేశంలో లో లిడ్ క్యాప్ ఛైర్మెన్ కాకుమాను రాజశేకర్ మాట్లాడుతూ సర్వే నెం 1580/ బి 3-64సెంట్ల కు చుట్టూ ప్రహారీగోడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు లెదర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, చర్మకారులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అందులో భాగంగా బద్వేలు నియోజకవర్గం లోని మాదిగ నిరుద్యోగ యువతకు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామని మొదటి విడత కార్యక్రమం కింద 100 నుంచి 150 మంది యువతకు ఉచిత శిక్షణ మరియు సర్టిఫికెట్ తో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడం, లేదా స్వయం ఉపాధి అవకాశాలకు బ్యాంకు రుణాలకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పతకాలు అద్భుతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి, కృష్ణమూర్తి, వైసిపి నాయకులు గొడుగునూరు ప్రతాప్. కె. ఓబయ్య,ఎం. పిచ్చయ్య జి. సుధాకర్, కె. బాలయ్య, సి. ఓబయ్య, జి. పుల్లయ్య, ఆర్. ఓబయ్య జి. శ్రీను, బద్వేల్ మండలం వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు పి. మల్లికార్జున, జి. జయరాజ్, సంఘ సేవకులు పిడతల. రవికుమార్, ఎస్ దేవదాస్ పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి నివాళులు అర్పించిన మడింపల్లి

దహనసంస్కారాలకు రూ.50 వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- గాలివీడు: అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కోటకొండ వెంకటరమణ మృతదేహానికి రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నివాళులు అర్పించారు. సోమవారం ఆయన మండలకేంద్రంలోని చిలకలూరిపేటలో మృతుని నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి ఏడుగురు సంతానం కావడంతో వారిని చదివించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతేగాక దహన సంస్కారాలకు గాను తక్షణ సహాయంగా రూ.50 వేలు నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఆకుటుంబానికి అన్ని విధాలుగా అండగా వుంటానని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్లంటే సేవాతత్పరులు: ఎమ్మెల్యే రవిరెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : వలంటీర్లంటే సేవాతత్పరులు అని ఎమ్మెల్యే పి.రవిరెడ్డి అన్నారు. సోమవారం స్థానికమండల అభివృద్ధి కార్యాలయంలో వాలంటరీలకు సన్మాన సేవ అవార్డులు అందజేసే కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కమలాపురంలోని దాదాపు పెద్ద సంఖ్యలో ఇళ్లకు అవసరాల ప్రకారం సహాయం చేసే వాళ్ళు వాలంటరీలని ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేసేవారు వాలంటరీలని తెలిపారు. వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి వాలంటరీల కృషి ఎంతో ఉందన్నారు. జగన్ ప్రభుత్వం వినుతఆలోచనలతో సచివాలయాలు వాలంటరీ వ్యవస్థ ప్రవేశపెట్టి 50 ఇళ్లకు సేవ చేసేలా వాలంటరీ పాత్ర ఇంట్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాలెం సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి ఎంపీపీ గండి భారతి నగర వైస్ చైర్మన్ లు మహమ్మద్ సాదిక్ (నారద) మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సభ్యుడు ప్రసాద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సభ్యుడు ఎస్ ఆర్ టి హిదాయిత్ మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి తాసిల్దార్ సుబ్రహ్మణ్యం మండల అభివృద్ధి అధికారి జ్యోతి నగర కమిషనర్ రాముడు పంచాయతీ కార్యదర్శులు వాలంటరీలు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రత్యేక శ్రద్ధతో ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తిచెందేలా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ట్రంకు రోడ్డు దారి మూసేస్తారా

శాశ్వత పరిష్కారం చూపండి

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరు ఊర్లోకి వెళ్లే ట్రంకు రోడ్డు దారిని మూసేస్తారా అంటూ చెన్నూరు గ్రామ ప్రజలు మండిపడ్డారు. సోమవారం చెన్నూరు బస్టాండ్ నుండి అన్ని పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పార్టీల కతీతంగా ర్యాలీగా తరలివచ్చి తాసిల్దార్ కార్యాలయంలో మాకు శాశ్వత పరిష్కారం చూపాలని నినాదాలు చేశారు. ఆదివారం సాయంత్రం రహదారి మధ్యలో అడ్డంగా కాంక్రీట్ గడ్డర్లను జాతీయ రహదారి అధికారులు ఏర్పాటు చేశారు. అది గమనించిన స్థానికులు జాతీయ రహదారిపైకి వచ్చి హైవే అధికారులను అడ్డుకోవడం జరిగింది. చెన్నూరి సిఐ పార్థసారథి జోక్యం చేసుకొని గ్రామ ప్రజలకు సర్ది చెప్పి గడ్డర్లను తీపియ్యడం జరిగింది. సోమవారం మధ్యాహ్నం దాదాపు రెండు గంటల ప్రాంతంలో కలెక్టర్ విజయరామరాజు దగ్గరికి ఎమ్మెల్యే సహకారంతో గ్రామ ప్రజలు వెళ్లారు కలెక్టర్కు గ్రామ ప్రజలు శాశ్వత పరిష్కారం చూపాలని 2014 సంవత్సరం నుండి ఇదే విధముగా కొత్త అధికారి వచ్చిన ప్రతిసారి ఇదేవిధంగా చేయాల్సి వస్తుందని శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి అధికారులు కు వారి ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకే అక్కడ కాంక్రీట్ గండర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల క్షేమం దృష్ట్యా చేస్తారని పేర్కొన్నారు. కాకపోతే మీ కోసం ఏదో ఒక పరిష్కారం చూపుతామని తాత్కాలికంగా అక్కడ ఎటువంటివి ఏర్పాటు చేయకుండా ఉంటారని, అనంతరం ఏదో ఒక శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు.

నిశ్చితార్థ వేడుకలకు హాజరైన పుత్తా

విశాలాంధ్ర -కమలాపురం : నగర పరిధిలోని సోమవారం బోయిళ్ల శంకర్ రెడ్డి ఆహ్వానం మేరకు నిశ్చితార్థ వేడుకల్లో లకు హాజరైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడుపుత్తా నరసింహారెడ్డి దంపతులు ఆశీర్వ దించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవరెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య కంకర సుబ్బారెడ్డి నబి సుబ్బారెడ్డి పల్లె రామ సుబ్బారెడ్డి రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్. జంపాల నరసింహారెడ్డి మాజీ ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి ఐటీడీపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-వేంపల్లె: ఈనెల 29వ తేదీన కడప కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ లు పిలుపునిచ్చారు. ధర్నాకు సంబంధించిన గోడ పత్రాలను సోమవారం వేంపల్లిలో వారు విడుదల చేశారు. వారు మాట్లాడు తూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2006సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుట కోసం ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశార న్నారు . ఈ సంక్షేమ బోర్డు సందురాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేయించుకుని కార్మిక కార్డులుద్వారా సంక్షేమ ఫలాలు 2019 సంవ త్సరం వరకు అనుభవిస్తూ వచ్చారన్నారు.. కానీ తరువా త జగనన్న ప్రభుత్వంవచ్చి నప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి ఫవర్ ఫైనాన్స్ పేరుతో కార్పొ రేషన్లకు దారి మళ్లించుకున్న నిధులను వెంటనే బోర్డు నందు జమచేసి ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రం లోనూ ప్రభుత్వ స్కీమ్లు, పథకాలు,కార్మిక సంక్షేమ నిధి ని కార్మికులకు అందచేయ్యాలన్నారు.ఈ కార్యక్రంలో మ న్యం. నాగేశ్వరరావు, బత్తల. చలపతి,చిన్నోడు, శ్రీనివా సులు, కృష్ణయ్య, రమణ, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

శివాలయంలో హరికథా సప్తాహం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాఘమా సాన్ని పురస్క రించు కొని స్థానిక అగస్తే శ్వర స్వామి దేవస్థానము (శివాలయం)లో ఫిబ్రవరి 27వ తేది నుండి మార్చి 4వ తేది వరకు హరికథా సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక శివాలయంలో తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొత్తమిద్దె రఘు రామిరెడ్డి మాట్లాడుతూ మాఘమాసాన్ని పురస్కరించుకొని 27వ తేదీ నుండి మార్చి 4వ తేదీ వరకు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రొద్దుటూరు పట్ట ణ పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మార్చి 1వ తేది శివభక్తులు 22 సంవత్సరాలుగా శివుని దర్శనార్థం చేసు కుంటారని, శివాలయం స్వామి వారి దర్శనం అనంతరం శ్రీశైలం స్వామి వారి దర్శనానికి వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో శివాలయం మెంబర్లు మల్లికార్జున, వెంక టేష్, శివభక్తులు శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన బత్యాల



విశాలాంధ్ర -రాజంపేట: సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యు లు చంద్రబాబు నాయుడు ను ఉండవల్లిలోని ఆయన నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసి రాజంపేటలో టికెట్ విషయంపై జరుగుతున్న అలజడులపై చర్చించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు. రాజంపేటలో ఎమ్మెల్యే టికెట్ టిడిపి,జనసేన నేతలు నాకంటే నాకని బయట చెప్పుకుంటూ తిరగడం వల్ల ప్రజల్లో అలజడి నెలకొందని కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గి ఆవేదన నెలకొందని టికెట్ విషయంపై బాబు ఒక స్పష్టత ఇస్తే గాని అపోహలు తొలగిపోవని తెలిపారు. టికెట్ విషయంపై చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పం దించి ఎవరు ఎలాంటి ఆలోచనలు పెట్టుకోవద్దు అని దగ్గ ర్లోనే మిగిలినవి కూడా ప్రకటిస్తామని బత్యాలకి రాజం పేట టికెట్ పై గ్రీన్ సిగ్నల్ ఇచ్చి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సోమలరాజు చంద్రశేఖర్ రాజు, హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరి బాలసుబ్రమణ్యం, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

విశాలాంధ్ర -మైలవరం : ప్రజా సంక్షేమమే టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డు ధ్యేయం అని జమ్మల మడుగు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ తల్లి సరస్వతి, భార్య జ్యోతి అన్నారు. సోమ వారం సాయంత్రం మండలం లోని తొర్రివేముల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సరస్వతి,జ్యోతి మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారని, మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బిడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. రాబోయే సార్వ త్రిక ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు, సూర్య పెద్దిరాజు యాదవ్ , కొండయ్య,క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, పాపిరెడ్డి, మల్లెల రవీంద్ర రెడ్డి, నక్కోనిపల్లె మహేశ్వర్ రెడ్డి, రెగడిపల్లె నారాయణ రెడ్డి, సూర్య రాయల్,నడిపి ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామాంజనేయులు చిన్న ఓబులరెడ్డి, రామకృష్ణ, రామసుబ్బ య్య, నాగార్జున, విశ్వేశ్వర్ రెడ్డి, రామారావు, వెంకటేష్, పరమేశ్వర్ రెడ్డి,సుమన్, ఏసన్న, బాలుడు, మునిస్వామి, చెన్నప్ప, రామ్మోహన్, ఓబులేసు, గురివిరెడ్డి, నరసయ్య, బాబు, రాజశేఖర్, గురుశేఖర్, బాలముని, ప్రతాప్, శ్రీను, నడిపి ఓబులేసు, మునిస్వామి, బాలసుబ్బ య్య, సురేష్ మరియు నాయకులు, పాల్గొన్నారు.

29న భవన నిర్మాణ కార్మికుల ఆందోళన : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరణ చాలని, నిలుపుదలచేస్తూ ఇచ్చిన 1214 మెమో రద్దు చేయాలని, 2019 నుంచి పెండింగ్ లో పెట్టిన పరిహారాల డబ్బులు కార్మికులకు తక్షణమే చెల్లించా లని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మి కుల (ఏఐటియుసి అనుబంధం) సంఘం జాతీయ సమితి పిలుపుమేరకు 29న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెట రీ కెసి.బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. లింగన్న లు విజ్ఞప్తి చేశారు. సోమవారం రవీంద్ర నగర్ భవ నిర్మాణ కార్మికుల అడ్డా యందు ఆందోళనకు సంబం ధించి న కరపత్రాలను విడుదల చేశారు. విడుదల చేయ డం జరిగింది. వారు మాట్లాడు తూ ఇతర రాష్ట్రాలైన తెలంగాణా, కర్నాటక, కేరళ, తమిళ నాడు ప్రభుత్వాలు అనేక కొత్త పథకాలను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుల ద్వారా అందిస్తున్నారని తెలిపారు. జగ న్మోహన్ రెడ్డి చేస్తున్న తప్పి దాలపై రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సి న సమయం అసన్నమయ్యిం దని, అందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా కార్మికు లంద రూ పోరాటానికి సిద్ధ పడాలని ఫిబ్రవరి 29 కలెక్టర్ కార్యాల యం వద్ద జరిగే ఆందోళనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు నరసిం హులు, రాముడు, శ్రీనివాసులు,మున్నా పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-కొండాపురం: స్వచ్ఛ భార త్ కార్మికులకు చెల్లిం చాల్సిన వేతనాలను తక్ష ణం వారి బ్యాంకు ఖాతా ల్లో జమ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం. మనోహర్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ఆందో ళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా సిబ్బందిని ఏర్పాటుచేశారని, ఇందులో సచివాలయం నుండి జనాభా ప్రాతిపదికన సిబ్బందిని తీసుకోవడం జరిగిందన్నా రు. కార్యక్రమంలో టి.కృపాకర్, గంగన్న, రంగానాథ్, పాములేటి సురేష్‌బాబు, లక్ష్మి, గుర్రమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

జెఎన్‌టియులో బిటెక్ ఫలితాల విడుదల

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి/ ఫిబ్రవరి - 2024 నెలలో నిర్వహించినటు వంటి బీటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్(ఆర్ 23)రెగ్యుల ర్, రెండవ, మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్(ఆర్20) రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ యం.సూర్యనారాయణ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటెక్ మొదటి సంవత్స రం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 304 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 158 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. బీటెక్ రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 337 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 195 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. బీటెక్ మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలకు 343 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 255 మంది ఉత్తీర్ణులైనట్లు తెలి పారు.ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొ డాక్టర్ ఎస్.హుస్సేన్ వలి, డాక్టర్ యం.సాంబయ్యలను వారు అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ యం. సూర్యనారాయణ ,పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధి పతులు అభినందనలు తెలిపారు.

అసంపూర్తి రోడ్లతో వాహనదారుల ఇక్కట్లు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా, నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరుగుతున్నప్పటికీ మధ్య మధ్యలో రోడ్లు అసంపూర్తిగా ఉండ టం వల్ల, ఆ రోడ్లను వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. పట్టణంలో గత సంవత్సర కాలం నుంచి, ప్రధాన రహదారిలో రోడ్లు వేస్తూ మధ్య మధ్యలో వదిలేసిన రోడ్లు అసంపూర్తిగా ఉండడం వల్ల పాదచారులు, వాహనదా రులు మరి యు స్కూటర్‌వాలాలు చాలా ఇబ్బందులకు గురై, తరచూ ప్రమాదాలకు గురవుతున్నా రని రోడ్లు, భవనాల శాఖ అధికారులు కనీసం అసంపూర్తిగా ఉన్న ప్రాంతాల్లో మట్టితోనైనా పూడ్చకుండా చోద్యం చూస్తు న్నారు అని ఆయన దుయ్య బట్టారు. ఎక్కడైతే రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయో అక్కడ మరమ్మత్తులు చేసి వెంటనే రోడ్లను పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు.

టిడిపిలోకి ఆగని వలసలు

విశాలాంధ్ర - చెన్నూరు : మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరిగిపోతున్నాయని, రోజు రోజుకు ఆదరణ మరింత ఎక్కువ అవుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. సోమవారం చెన్నూరులో చాణక్య తన వర్గంతో పార్టీలో చేరెందుకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చాణక్యను తన అనుచర వర్గాన్ని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి, యువ నాయకుడు చైతన్య రెడ్డి లు మాట్లాడుతూ సైకో పాలనకు అంతమొందించాలని, బీసీలకు పెద్దపేట వేసేది తెలుగుదేశం పార్టీని అని పేర్కొన్నారు. చెన్నూరులో బీసీలో అధికంగా తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని, రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీ తెప్పించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుడు లాగా పని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షులు కుంచం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జన్న, మండల మాస్ లీడర్ రాణా ప్రతాపరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామ కోటిరెడ్డి, జిల్లా నాయకులు ముక్తియార్, మన్సూరు అక్బర్, కాపు నాయకుడు ఆకుల ప్రసాద్ బాబు, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, బీసీ సీనియర్ నాయకులు జల్లి భాస్కర్, ఖాజా హుస్సేన్, పాలగిరి పెద్ద సుబ్బారెడ్డి, వేల్పుల సుబ్రహ్మణ్యం, కొండ పేట మాజీ సర్పంచ్ మన్నె మోహన్ రెడ్డి, జడ లక్ష్మీనారాయణ, ఆటో బాబు, బొమ్మన శ్రీకాంత్ ఐటిడిపి చాంపియన్ మణికంఠ జనసేన నాయకుల విశ్వం,పాల్గొన్నారు.

నూతన రామాలయంకు భూమి పూజ

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీ సోమశిల ముంపు గ్రామం ఎస్.వెంకటాపురం రాష్ట్రంలోనే అతిపెద్ద దళిత కాలనీలోని మలినేనిపట్నం కాలనీలో సోమవారం వేములూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచరి సూర్యనారాయణ రెడ్డి ఆర్థిక సహాయంతో మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో శ్రీ పట్టాభిరామ రామాలయం నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం వేద పండితులు, వేదమంత్రాలతో తొలి టెంకాయ ఎస్సీ కార్పొరేషన్ కడప అన్నమయ్య జిల్లాల ఈడి డాక్టర్ హనుమంత వెంకటసుబ్బయ్య, అట్లూరు మండల అధ్యక్షురాలు పొత్త పి. రమాదేలు ముఖ్య అతిథిలుగా పాల్గొని టెంకాయ కొట్టారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న వీరికి గ్రామస్తులు పూల మాలలు, శాలువాలుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండ్ల రఘురాం రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బోవిల్ల నర్సారెడ్డి, చందువాయి రాము, మల్లెం కొండయ్య, పొత్త పి.నరసింహ, పెంచలయ్య వేణు, గంపల మునయ్య, వరికుంట గోపాలయ్య, వరికుంట తిరుపయ్య, గంపల పాపయ్య, వరికుంట బద్రి, టైలర్ ఎల్లయ్య, పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజా సేవ చేస్తానని ఒంటిమిట్ట మండల ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి అన్నారు. అక్కి లక్ష్మీదేవికి గత కొద్దికాలంగా అనారోగ్యంగా ఉండడంతో ఆమె సెలవు పెట్టి వెళ్లిపోయింది. ఆ పదవిని ఇన్‌చార్జి ఎంపీపీగా గడ్డం జనార్దన్‌రెడ్డి నిర్వహించేవారు. అయితే ఆయన కూడా గత కొద్దిరోజుల క్రితం మృతి చెందడంతో తిరిగి సోమవారం అక్కి లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలతోనే ఉంటూ ప్రజా సేవ చేస్తానని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఆదేశాల మేరకు నడుచుకుంటానని ఆమె పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో తిరిగి వైసీపీ అధిక స్థానాలను గెలుచుకొని జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఆమె జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో రాజంపేట ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు అత్యధిక మెజారిటీతో గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీవన్ రామచంద్ర, ఈఓపీఆర్డీ కుమార్ రంగయ్య, వైసీపీ యువ నాయకులు సాలాబాద్ బుజ్జి, వైసీపీ నాయకులు ఎర్రబాబు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మీడియా ఛైర్మన్ తులసిరెడ్డిని కలసిన శ్రీకాంత్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అనంతపురం జిల్లా కేంద్రం న్యూ టౌన్‌లోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం జరిగిన ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణ భారీ బహిరంగ సభలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీకాంత్ మరియు తన అనుచరులతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక పరిస్థితుల గురించి వివరించారు. అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాంత్ అనుచరవర్గం మధు, శివాజీ, గణేష్, అశోక్, వంశీ పాల్గొన్నారు.

మద్యపాన నిషేదంపై మాటతప్పి, మడమతిప్పిన సీఎం జగన్

విశాలాంధ్ర -రాజంపేట: ఈ నాసిరకం మద్యం పోవా లంటే మహిళల మాంగల్యాలు మంట కలవ కూడదంటే జగన్ పోవాలి.. చంద్రన్నే రావాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు సోమవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం రేట్లను 3 రెట్లు పెంచాడు ఈ జగన్ రెడ్డి. 57 నెలల నెలల పాలన లో సుమారు 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రు ల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. నాసి రకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారు.జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయి. రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదా యం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచు కొన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో 4 లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాం సాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారు. మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతిం చటం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారు.ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశారు.మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుంది- మద్యం మహమ్మారికి వీరే బాధ్యులు.ఈ నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి..చంద్రన్నే రావాలన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కొండాపురం: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవగుడి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తాళ్ల ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటుచేసిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయనకు గ్రామంలోని రెండెద్దుల రామాంజనేయ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం సుమారు 30కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి వెలు తూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ను వివ రించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం తథ్యం అని తెలిపార. జమ్మలమడుగులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేయుచున్న నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి, శంకర్ రెడ్డి, గోరుశెట్టి బాబు, అరుణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొత్తపల్లె పంచాయతీ లోని ఆటో నగర్‌లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి సొంత నిధులు రూ.2 కోట్లతో 2 ప్రధాన రహదారులను సోమవారం భూమిపూజ చేశారు. ఈ సంధబ్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేక వ్యాపారులకు అసౌకర్యంగా ఉండేదని, ప్రజల సౌకర్యార్థం ఈ రోడ్డును తన సొంత నిధులతో భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఆటోనగర్ వ్యాపారులకు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చానని నేడు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని అన్నారు. గతంలో ఇక్కడి వ్యాపారస్థులు తెలుగు దేశం పార్టీ హయాంలో ఎన్ని సార్లు తెలిపిన టీడీపీ నాయకులు పరిష్కరించలేదని కానీ తమ ప్రభుత్వంలో చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విలువలతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఫేర్వెల్ డే కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ జయలక్ష్మి అధ్యక్షత వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఉపాధ్యాయు లు చెప్పిన పాఠాలు చక్కగా చదువుకొని రాబోవు పరీక్షల్లో చక్కగా పరీక్షలు రాసి అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆశీర్వదిస్తూ విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమాజం పట్ల మన బాధ్యత పెరుగుతుందని అలాగే ప్రతి విద్యార్థిని విద్యార్థి కూడా సమాజంలో జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు కొత్త విధానాలను నేర్చుకుంటూ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుంటూ ప్రతి ఒక్క రు కూడా ఆత్మవిశ్వా సంతో ముందుకు వెళ్ళిన ప్పుడే జీవితంలో సక్సెస్ అవుతా రని ప్రతి ఒక్కరు కూడా తల్లి తండ్రి గురువు దైవం సూత్రాన్ని పాటిస్తూ జన్మనిచ్చిన తల్లిదం డ్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మర్చిపోకుండా వారు సూచనలతో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకుంటూ ఉన్నత స్థితికి ఎదగాలని తద్వారా తల్లిదండ్రులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులందరికీ కూడా పరీక్షలు దృష్టిలో పెట్టుకొని వారికి పరీక్ష ప్యాడ్స్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు రమణ, కే సుబ్రహ్మణ్యం, జి సరిత, రమణయ్య, శ్రీవిద్య, ప్రసన్న లక్ష్మి, శ్రీనివాసులు, నరేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలం వెల్లాల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ వెల్లాల భాస్కర్, ఎంపీటీసీ ప్రభావతిలు టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశంలోకి వలసల బాట పట్టారని అన్నారు. వైకాపాకు చెందిన కౌన్సిలర్ మునీర్, గంజికుంట ఆంజనేయులు, నేడు రాజుపాళెం మండలానికి చెందిన వెల్లాల భాస్కర్ తెలుగుదేశం పార్టీలో చేరడం, తేదేపా పాలనలోనే సామాజిక న్యాయం సిద్ధిస్తుందని అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దౌర్జన్యాలకు విసిగి వేసారి పోయిన వారు చంద్రబాబు పాలనకు మద్దతు తెలుపుతూ తెలుగుదేశం పార్టీలో చేరడం హర్షనీయం అన్నారు. వైకాపా మునిగిపోయే నావ లాంటిదని, రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, గంజికుంట ఆంజనేయులు, కౌన్సిలర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కష్టాలు.. అల్లాడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-కొండాపురం: చుట్టూ నీరు ఉన్న గ్రామాల్లో నీటి కోసం అల్లాడుతున్న ప్రజల కష్టాలను పరిశీలించడానికి సోమవారం జిల్లా ట్రైనీ కలెక్టర్ గౌతమ్ భరద్వాజ్ కొండాపురంలోని పునరావాస కేంద్రాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా గండికోట నిర్వాసితులు గండికోట ప్రాజెక్టు నిర్మాణం కోసం మేము సర్వస్వం కోల్పోయి త్యాగం చేస్తే కనీసం గ్రామాలలో నీరు లేక ప్రజలు అల్లాడుతున్నామని అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నీటి వసతులు ఏర్పాటు చేయాలని ఆయనను వేడుకున్నారు. గ్రామాలలో గతంలో ఏర్పాటుచేసిన బోర్లలో భూగర్భ జలాలు అడుగింటి పోవడంతో బోర్లలో నీరు లేక పిల్లలకు రెండు, మూడు రోజులకు ఒకసారి స్నానాలు చేయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన ఎలాంటి ఫలితం లేదని కనీసం తమరైన స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చిత్రావది నది ప్రాంతంలో బోర్లు ఏర్పాటుచేసి నీటి సరఫరా అందజేయాలని లేని ఎడల రాబోయే 3, 4 నెలలు నీటి సమస్య తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ నాగప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన సునీల్ రెడ్డి

పీలేరులో హ్యాట్రిక్‌తో వైసీపీ సత్తా చాటుతాం

విశాలాంధ్ర-పీలేరు: కుప్పంలో జరిగిన వైసిపి ఎన్నికల సిద్ధం కార్యక్రమానికి వైసీపీ యువ నాయకులు పీలేరు సచివాలయ రెండు కన్వీనర్ యంగ్ స్టార్ సునీల్ రెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సునీల్ రెడ్డి ని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ జరగనున్న ఎన్నికలలో హ్యాట్రిక్ తో పీలేరులో వైసీపీ సత్తా చాటుతామని పేర్కొన్నారు. అలాగే ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా ఎన్నికలకు బ్రహ్మాస్త్రంగా పనిచేస్తాయని ఆయన ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదలకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాయని ప్రజలు కూడా వైసీపీ వెంటే ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి విజయ దుంకా మోగిస్తుందని 175 కు 175 వస్తాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

జగన్ వైరస్‌ను తరిమికొట్టేందుకే ఒకటైన టీడీపీ జనసేన

తెలుగుదేశంపార్టీ గెలుపుతో రాష్ట్రంలో మారనున్న రూపురేఖలు

వైసీపీ పాలనలో ఎస్సిలకు ద్రోహం చేసిన జగన్ రెడ్డి

బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటా నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్రానికి పట్టిన జగన్ రెడ్డి వైరస్ ను తరిమికొట్టేందుకే తెలుగుదేశం,జనసేన ఒకటయ్యాయని,వైసీపీ ప్రభుత్వాన్నిగద్దెదించేంత వరకు విశ్రమించేదిలేదని, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఆయన పీలేరు పట్టణంలోని రత్నం స్కూల్, కొత్తపల్లి రోడ్డు, రాజీవ్ నగర్ కాలనీ పలు ప్రాంతాల్లో టీడీపీ-జనసేన కార్యకర్తలతో కలిసి బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో ఉన్న సంక్షేమపథకాలు వివరిస్తూ ఇంటింటా ప్రచారం కొనసాగించారు.అయన మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో అంబేడ్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఎస్సిల పేద విద్యార్థులకు విదేశాల్లో గొప్ప చదువులు చదివించి న ఘనత తెలుగుదేశం పార్టీదేనని, ఎస్సిలకు కార్పోరేషన్ల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి సహాయం అందించారని అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ద్వారా ఎస్సి విద్యార్థులకు కార్పోరేట్ విద్యను ఉచితంగా అందించారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అంబేడ్కర్ విదేశీ విద్యను రద్దుచేసి విదేశాల్లో గొప్ప చదువును విద్యార్థులకు దూరంచేశారని,బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ రద్దు చేసి కార్పోరేట్ విద్య ను కోల్పోయారని అన్నారుఎస్సి కార్పోరేషన్ల నిధులు నిర్వీర్యం చేస్తూ ఒక్క లోను కూడా ఇవ్వకుండా ఎస్సిలకు ఆర్థికంగా నష్టపరిచారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిషత్తును నిర్ణయించేది ప్రజలేనని ప్రజలకు విస్మరించే ప్రభుత్వాలు ఘోరంగా ఓటమి పాలవడం ఖాయమని,టీడీపీ-జనసేనకూటమితో రాష్ట్ర రూపురేఖలు మారనున్నాయని ప్రజల నిర్ణయాన్ని కట్టుబడి ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలోటీడీపీ-జనసేననాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘాలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ శాఖ సహకారం శూన్యం

నిత్య పూజ ఆలయ చైర్మన్ కొండారెడ్డి విమర్శ

విశాలాంధ్ర-సిద్దవటం : ఉమ్మడి కడప జిల్లా సిద్దవటం మండలం లంకమల్ల అభయారణ్యంలో వెలసిన నిత్య పూజేశ్వర కోన అభివృద్ధికి ఎండోమెంట్ శాఖ వారు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని హుండీ ఆదాయం తీసుకెళ్లారే తప్ప ఎటువంటి ఆలయ అభివృద్ధి నోచుకోలేదని చైర్మన్ కొండారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ భక్తులు సహకారంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నాం తప్ప ఎండోమెంట్ శాఖ వారు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఆయన అన్నారు. నిత్య పూజేశ్వర కోనలో వేంపల్లి కి చెందిన శివ భక్తుడు6 లక్షల రూపాయల వ్యవధితో ఆలయం చుట్టూ కటాంజనం సమకూర్చాడు అని ఆలయ గర్భగుడిలో గ్రానైట్ పనులు కడపకు చెందిన శివ భక్తుడు పనులు చేయించి అభివృద్ధికి నాంది పలికారని అంతే తప్ప ఎండోమెంట్ శాఖ తరపున ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవని శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మార్చి నెలలో 7,8,9, తేదీలలో జరిగే కార్యక్రమాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కలెక్టర్ దగ్గర జరిగే సమావేశంలో అన్ని వివరాలు వెల్లడిస్తామని చైర్మన్ కొండారెడ్డి అన్నారు. వెహికల్స్ సిద్దవటంలో ఆపివేయడం వల్ల శివ భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో శివ భక్తుల విజ్ఞప్తి మేరకు ఆపకుండా పంపించాలని ఆయన అన్నారు వెహికల్స్ అక్కడే ఆపడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. పంచలింగాల నీటి గుండాలలో అపరిశుభ్రత ఉండడం పై భక్తులు మండిపడ్డారు కోన కు వెళ్లే రహదారి వెహికల్స్ వెళ్లేటప్పుడు దుమ్ము వేగసిపడడంతో శివ భక్తులు మండిపడ్డారు శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎండోమెంట్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని శివ భక్తుల కోరారు.

మద్యనిషేధంపై మాటతప్పి మడమతిప్పిన జగన్

విశాలాంధ్ర-మదనపల్లె : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మదనపల్లె మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ కత్తి లక్ష్మన్న, మీడియా మేనేజర్ యర్రబల్లి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మద్యం రేట్లను 3 రెట్లు పెంచాడు ఈ జగన్ రెడ్డి. 57 నెలల నెలల పాలనలో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడు అని నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి, నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారని, జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయి, రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొన్నారు, వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో 4 లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారు, మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారు, ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశారు, మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుంది- మద్యం మహమ్మారికి వీరే బాధ్యులు, ఈ నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి... చంద్రన్నే రావాలి - అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, కత్తి లక్ష్మన్న, మేకల రెడ్డి శేఖర్, యర్రబల్లి వెంకటరమణ రెడ్డి, ఎం.వీ రమణ, తలారి శ్రీనివాసులు, కాశీ శ్రీ రామ్, పసుపులేటి శ్రీనివాసులు, ప్రభాకర్, ప్రకాష్, రెడ్డి శేఖర్ నాయుడు, సీనా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితులకు గాయత్రి హెయిర్ డోనేషన్

ఇప్పటికి 42వ మంది కేశాలు దానం

విశాలాంధ్ర -మదనపల్లి :మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్,ప్యాడ్ బ్యాంక్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమం కు మహిళలు,చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనస్సును చాటుకుంటున్నారు.మదనపల్లి కు చెందిన కృష్ణ ధర్మపత్నీ గాయత్రి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు.గాయత్రి కు ప్రశంస పత్రం తో పాటు పూలమొక్క బహుకరించి అభినందించిన హెల్పింగ్ మైండ్స్ బృందం.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులు కోసం ఇప్పటికి 42 మంది కేశాలు దానం చేశారు అని,రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ బాధితులకు విగ్గులు తమ సంస్థ ఉచితం గానే అందిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పవన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బార్లపల్లి రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

విశాలాంధ్ర-మదనపల్లి: వైసిపి ప్రభుత్వంలో నాసిరకం మద్యం సేవించి రోగాల బారిన పడి దుర్మరణం పాలు కావడం, మరోవైపు మంచి మద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్ళి ప్రమాదాలలో మృత్యువాత పడటం ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అంటూ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మండిపడ్డారు. చీకలబైలు పంచా యతీ బార్లపల్లి వద్ద జరిగిన ప్రమాదం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ జే బ్రాండ్ నాసిరకం మద్యం ఎన్నో కుటుంబాలను అనాథలుగా చేస్తున్నాయని ఆరోపించారు. ఆంధ్ర మద్యం సేవించిన వారు లివర్ వ్యాధులకు గురై మరణించడంపై జాతీయ సంస్థల ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. బార్లపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో ఐదు మంది మృత్యువాత పడటం ప్రభుత్వ హత్యలే అన్నారు. పాలు పోసి వస్తు రోడ్డు పక్కన నిలబడి వున్న సుబ్రహ్మణ్యం, చంద్ర కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామి ప్రకారం మద్యం నిషేధం చేసి మాట నిలుపుకుని ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ్ రెడ్డికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-సిద్దవటం : రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డికి సిద్దవటం మండలానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.వి సుబ్బయ్య, రావుల సుబ్బారెడ్డి లు ఘనంగా సోమవారం సన్మానించారు. అలాగే రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. అంతేగాక ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి లు ఆయన్ను సన్మానించారు.

నాగార్జున మోడల్ స్కూల్ రామరాజుపల్లె బ్రాంచ్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : నాగార్జున మోడల్ స్కూల్, రామరాజుపల్లె బ్రాంచ్లో 26.02.2024న యుఫోరియా -2024 పేరున నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగినవి. ఈ వేడుకలకు విద్యాసంస్థల చైర్మన్ యం.శివశంకరరెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి లు హాజరయ్యారు..నాగార్జున విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీదేవి విద్యాసంస్థల విజయ పరంపరకు సంబంధించిన పాఠశాల నివేదికను వినిపించారు. ఎప్పటికప్పుడు అత్యాధునిక బోధనపద్ధతులను అనుసరిస్తున్నామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా శిక్షణనిస్తున్నామనీ, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నంలో భాగంగా వార్షికోత్సవం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల సంపూర్ణ వికాసానికి కృషిచేస్తున్నామనీ, తెలిపారు. విద్యాసంస్థ ప్రగతిలో భాగస్వామ్యమౌతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతా భివందనములు తెల్పుతున్నామన్నారు.బచన్ ప్లే స్కూల్లో కిండర్ గార్టెన్ పూర్తిచేసుకున్న చిన్నారులకు చైర్మన్ డైరెక్టర్లకాన్వోకేషన్ పట్టాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పుడో విశ్వవిద్యాలయాలలో తీసుకోవలసిన పట్టాను తమ చిన్నారులు ఇప్పుడే తీసుకొంటుంటే తల్లిదండ్రులకు కలిగిన ఆనందం అనిర్వచనీయం. ఈ కార్యక్రమంలో మోడల్స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, రామరాజుపల్లె బ్రాంచ్ ప్రిన్సిపాల్ అరుణ, హెడ్మాస్టర్ వీరశివ బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేటితరం ప్రజలకు ఈ-స్కూటర్ హబ్

డిప్యూటీ సీఎం అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నేటి ప్రజల అవసరాలకు అనుగుణంగా తక్కువ ధరకు బ్యాటరీ బేస్డ్ ద్విచక్ర వాహనాల షోరూం ఏబీఎం ఈ-స్కూటర్ హబ్‌ను ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని ఉప ముఖ్య మంత్రి అంజద్‌బాష తెలిపారు. కడప నగరం చిలకలబావి ప్రాంతంలో నగరానికి చెందిన నజీర్‌బేగ్, అనుబేగ్‌లు ఏర్పాటు చేసిన ఏబీఎం ఈ-స్కూటర్ హబ్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలమంతా ఎలక్ట్రికల్ వాహనాలదేనన్నారు. వాతావరణ కాలుష్యం అనేది లేకుండా బ్యాటరీ సహాయంతో ఈ వాహనాలు నడుస్తాయన్నారు. మన రాష్ట్రంలోని ధర్మవరం గల ప్లాంట్‌లో తయారు చేసే ఈ నూతన వాహనాలు అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రజలు ఏబీఎం ఈ-స్కూటర్ హబ్ షోరూంను సందర్శించి తమకు నచ్చిన వాహనాన్ని ఎంపిక చేసుకుని వీరి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నజీర్‌బేగ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

న్యాయ సాధన సభకు యువజన కాంగ్రెస్ నేతల హాజరు

కడప జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుమంత్ కుమార్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు సోమవారం అనంతపురంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన న్యాయ సాధన పేరుతో జరుగు బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొననున్న సందర్భంగా సభ విజయవంతం కోసం కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ అధ్యక్షతన భారీ సంఖ్యలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధాని కావడం తధ్యమని తెలిపారు. సభకు అన్ని నియోజకవర్గాల అసెంబ్లీ అధ్యక్షులు ప్రొద్దుటూరు వంశీ యాదవ్ పులివెందుల కొమ్మద్ది శ్రీసాయి, మైదుకూరు మల్లికార్జున్ రెడ్డి, కమలాపురం శివ ఆది జమ్మలమడుగు సునీల్ కుమార్, బద్వేల్ మహబూబ్ బాషాలతో పాటు అధిక సంఖ్యలో యువత బయలుదేరారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ మహమ్మద్ ఖాన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఇందిరమ్మ కాలనీలోని 200 ఇళ్లకు సంబంధించి తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని అనేక దపాలుగా స్థానిక ప్రజాప్రతినిధులకు మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లు సీట్లతో గెలిచిన నాయకులు కలెక్టర్ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉన్న ఇందిరమ్మ కాలనీ ప్రజల నీటి సమస్య పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి సిపిఐ పట్టణ నాయకులు పుల్లయ్య నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు సురేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద సంఘటన బాధాకరం

విశాలాంధ్ర- రాయచోటి: రామాపురం మండలంలోని జాతీయ రహదారి పై సెరికల్చర్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన రహదారి ప్రమాదంలో రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడం చాలా బాధాకరం అని మానవత చైర్మన్ శివ గంగిరెడ్డి , యూత్ ఐకాన్ వినయ్ కుమార్ అన్నారు. సోమవారం ప్రభుత్వ హాస్పిటల్ లోని మార్చురీ నందు ఉన్న మృతదేహాలకు నివాళులర్పించారు.

పొదుపుతో...ఆర్థిక సాధికారత

జిల్లాలో నేటి నుండి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

- జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకుని ఆర్థిక లాభాలను పొంది ఆర్థిక సాధికారత సాధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్బిఐ వారి “ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024” ప్రచార పోస్టర్లను జేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది 2024 ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటి వరకు జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. అలాగే డబ్బులను అనవసరంగా ఖర్చులు పెట్టకుండా పొదుపు చేయడం, అవసరానికి మాత్రమే ఖర్చు చేయడం, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు పోటీలు నిర్వహిస్తారు. వీటన్నిటిపై ప్రజలందరూ అవగాహన కల్పించుకుని ఆర్థిక సాధికారతను సాధించాలని జేసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

విశాలాంధ్ర- రామాపురం : మండల పరిధిలోని జాతీయ రహదారి కేంద్ర పట్టు పరిశ్రమ పరిశోధన కేంద్రం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిలిచిన లారీని మోటర్ బైక్ ఢీకొని ముగ్గురు మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ రెడ్డి తెలిపారు. సరస్వతి పల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు గంగాభవాని (32) కృష్ణ బాబు (22) వినీత (4) సరస్వతి పల్లి నుండి రాయచోటికి వైద్యం కోసం మోటర్ బైక్ పై బయలుదేరారు. మార్గమధ్యంలో కేంద్ర పట్టు పరిశ్రమ పరిశోధన కేంద్రం నిలుచున్న లారీని ఎనుకవైపు నుండి ఢీకొనడంతో మోటర్ బైకు లారీ కిందికి దూరిపోవడంతో కృష్ణ బాబు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. గంగాభవాని వినీతాలను కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా వారిని రాయచోటి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందారు. గంగాభవానికి ముగ్గురు పిల్లలు ముగ్గురిలో వినీత చిన్న కుమార్తె కృష్ణ బాబు బావ కుమారుడు ఒకే కుటుంబంలో ముగ్గురు ఇంటి వద్ద నుండి రాయచోటికి బయలుదేరిన వారు గంటలోపే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని వార్త తెలియడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం గ్రామస్తుల నుండి ఎవరి వల్ల కాలేదు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం శవాలను ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు పోస్టుమార్టం శవాలను బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకురాలు దుద్యాల అనితదీప్తి పేర్కొన్నారు.టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యంలో సోమవారం ఓబనపల్లి గ్రామపంచాయతీలోని అరుంధతివాడలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా అనితదీప్తి మాట్లాడుతూ వైసిపి ఆరాచక పాలనతో అభివృద్ధిలో 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ప్రగతి బాటలోకి తీసుకురాలంటే అది ఒక్క చంద్రబాబునాయుడు కే సాధ్యం అని అన్నారు.పరిపాలనలో అపారమైన అనుభవం ఉన్న చంద్రబాబు కు పట్టం కట్టాలని ప్రజలను, ఓటర్లను కోరారు.టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాప్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర, సీనియర్ నాయకులు మద్దిన గిరినాయుడు, మిట్టబీధి మధు,దరోరి రవినాయుడు,దారపునేని వెంకటరమణనాయుడు,ఎసోబ్ చౌదరి, నగిరిపాటి సంతోష్ స్థానిక కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొని విస్తృత ప్రచారం చేపట్టారు.

29 నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర- రామాపురం : ఈ నెల 29 నుండి రామాపురం మండలం రాచపల్లె గ్రామం నాయునివారి పల్లె నుంచి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల కన్వీనర్ జనార్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి జెడ్పిటిసి వెంకటరమణ లో తెలిపారు. మండలంలోని స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ నుండి రాశి పల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం గురువారం 10 గంటలకు నాయుని వారిపల్లెలో పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి ప్రచార కార్యక్రమం ప్రారంభించినట్లు వారు తెలిపారు. మండలం లోని 13 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై, ప్రచార ప్రారంభ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి వైసిపి నాయకులు వెంకట సుబ్బారెడ్డి శ్రీధర్ రెడ్డి సత్య యాదవ్ ఉప సర్పంచ్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వానరాచపల్లెలో తాగునీటి కష్టాలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ వానరాచపల్లెలో త్రాగునీటీ కష్టాలు రోజు రోజుకు వెంటాడుతున్నాయని గత 20 రోజులుగా తాగెందుకు గుక్కెడు మంచి నీళ్లు కరువయ్యాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు, మోటార్ వున్నా సరిపడే నీళ్లు రావడంలేదని అర కోరగా వచ్చిన మిగిలిన వారికి తీవ్ర ఇబ్బం దులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిబోర్ చేసిన లేక నూతనంగా వేరే బోరు వేసిన తమకు తాగునీటి కష్టాలు తప్పుతాయని లేకుంటే కొన్ని రోజుల పాటు ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ సర్పంచ్ గాని, నాయకులకు, ఎవరికి తమ కష్టాలు పట్టవని అంటున్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏ ఈ ప్రసాద్ ను వివరణ కోరగా గ్రామంలో సమస్యలతో అడిగి తెలుసుకుని తాగు నీటినందించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. మరమ్మతులు చేసేందుకు వీలు లేకుంటే అధికారుల అనుమతులతో ట్యాంకర్లుతో మంచినీటిని సరఫరా చేస్తామన్నారు.

ప్రత్యేక రాష్ట్రం కోసం శంఖారావం పూరించండి

వైసీపీ, టీడీపీలకు డాక్టర్ కుంచం సూచన

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం మాజీ సీఎం చంద్రబాబు, ప్రస్తుత సీఎం జగన్ ఇరువురు శంఖారావం పూరిస్తే బాగుంటుం దని రాయల సీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలకు సంబంధించి అటు టిడిపి ఇటు వైసిపి రెండు పార్టీలు శంఖారావం పేరిట సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. అదేదో రాయల సీమ ప్రత్యేక రాష్ట్రం కోసం శంఖారావం పూరిస్తే సీమవా సులు హర్షిస్తారని తెలిపారు. తాను దశాబ్దాల తరబడి ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం కోసం అనేక ఉద్యమా లు నిర్వ హించానన్నారు. ప్రత్యేక రాయలసీమ ఏర్పడితే స్వర్ణ రాయలసీమ చేసుకునే అవకాశం మెండుగా ఉంద న్నారు రాయలసీమ సమగ్రాభివృద్ధికి అన్ని వనరులు పుష్క లంగా ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటే

దేశం లోనే రాయలసీమ రాష్ట్రం ప్రపంచ భౌగోళిక చిత్రపటంలో అభి వృద్ధి చెం దిన రాష్ట్రంగా నిలు స్తుంది అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని ఉద్య మాలు నిర్వహించా మన్నారు. ప్రస్తుత సమయం లో కుం చం రావాలి రాయల సీమ రాష్ట్రం కావాలి అన్న నినాదంతో ముందుకు వెళుతున్నాను అన్నారు. సీమ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా, పారిశ్రామికీకరణ దిశగా అడుగు వేయాలనే ఆలోచనతో, కడప ఉక్కు హక్కును సాధించు కోవాలనే తపనతో ఖాయిలాపడిన పాలకేంద్ర, చెన్నూఉఉ చెక్కర ఫ్యాక్టరీ కార్మిక, కర్షక జీవితాలు నిండుగా పండాలన్న సంకల్పంతో కృషి చేస్తున్నా నన్నారు. అందుకే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాయలసీమ వాణి వినిపించేందుకు తాను కడప లోక్సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. ప్రజలు తప్పక ఆదరిస్తారని తనను గెలిపిస్తారని వెంకటసుబ్బారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

శంఖారావం మహాసభకు తరలిన తులసి రెడ్డి బృందం

విశాలాంధ్ర-వేంపల్లె: అనంతపురంలో సోమారం నిర్వ హిం చిన ఎన్ని కల శంఖారావం మహాసభకు వేంపల్లి నుండి పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురానికి బయలుదేరారు. తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంట్, నిరు ద్యోగుల కు ఉద్యోగాలు రావాలంటే అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న, విభజన హామీలు అమలు కావాలన్నా కాంగ్రెస్తోనే సాధ్యమ న్నారు. నిరుద్యోగులు యువకులు కర్షకులు కార్మికులు రైతులు విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అందరూ కూడా కాంగ్రెస్ వైపు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఉన్నారని. కాంగ్రెస్ పార్టీ ఇటు రాష్ట్రంలో అటు దేశంలో రెండు చోట్ల కూడా విజయ్ దుందుభి మోగిస్తుందన్నారు. వామపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి వస్తుందని డాక్టర్ నరేడ్డి తులసి రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎలక్షన్లు చెడుకు మంచికి మధ్య జరుగుతున్న పోరు అన్నారు. కార్యక్రమంలో పులివెందుల సమన్వయ కమిటీ సభ్యుడు మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, చెన్నకేశవ, రాజా ,ఉత్తన్న, బిద్రి, రవి, పీర్ భాష ,కుక్కల్ రాజా, వినయ్ ,రా జు, శివ, సుబ్బ రాయుడు ,సుబ్బరాయుడు, మాస్, అమర్, పులివెందుల నుంచి కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి పాల్గొన్నారు.

కడప విద్యార్థినికి పార్లమెంటులో ప్రసంగించే అవకాశం

విశాలాంధ్ర-పులివెందుల: భారత పార్ల మెంట్ భవన లో ప్రసంగించే అరుదైన సువర్ణ అవకాశం వైఎస్సార్ జిల్లా కడప ఎస్కెఆర్ కళాశాలకు చెందిన సయ్యద్ సానియాకు లభించిం ది. ఈ సంద ర్భంగా నెహ్రు యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ మాట్లాడుతూ భారత ప్రభు త్వం యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ, నెహ్రు యువ కేంద్ర సంగతాన్ ఆంధ్ర ప్రదేశ్ వారు వర్చువల్మోడ్లో నిర్వహించిన జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2024 అనే కార్యక్రమంలో సానియా పొల్గొన్నారన్నారు. జిల్లా స్థాయి నుంచి గెలుపొంది రాష్ట్ర స్థాయికి అటు తర్వాత రాష్ట్రస్థాయి నుంచి దేశ స్థాయికి వెళ్లి అత్యంత ప్రతిభ చాటారన్నారు. ఆ మేరకు సానియా ఆంధ్ర ప్రదేశ్ నుంచి వెళ్లి పార్లమెంట్ భవనంలో ప్రసంగిస్తుందని తెలిపారు. సానియా చదువుకుంటూ మంచి వ్యక్తిగా రాణిం చటం ఆనందదాయకమని తద్వారా కుటుంబ సభ్యులకు, జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారని, ఇలాంటి వారిని మన జిల్లా యువత స్ఫూర్తి గా తీసుకొని మరెన్నో శిఖరాలు అధిష్టించాలని అయన ఆశించారు.

ప్రకృతి ఆహారమే ఆరోగ్య ప్రదాయిని

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : సిరిధాన్యాలైన రాగులు, సొద్దలు ద్వారా రాగి సం గటి, సొద్ద సంగ టి ప్రకృతి ఆహారమని పౌష్టికాహారమైన శెనక్కాయల పచ్చడి ఆరోగ్య ప్రదాయిని అని ప్రతి ఒక్కరు సిరిధాన్యాలైన ప్రకృతి ఆహారం తినాలని ఒంటిమిట్ట మండల ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి అన్నారు. సోమవారం కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు శివభక్తుడు సుబ్బారావు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణకు ముఖ్యఅతిథిగా ఒంటిమిట్ట మండల ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి పాల్గొని భక్తుల కు, పర్యాటకులకు, యాచకులకు, వాహనచోదకులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఆమె మాట్లాడుతూ తాను ఈరోజు బాధ్యతలు స్వీకరించడం కాశీవిశ్వేశ్వరస్వామి పుణ్య మని అందుకు దేవుడు ఈరోజు ఇలా పేదలకు, భక్తులకు పర్యాటకులకు, వాహనచోదకుల కు అన్నప్రసాద వితరణ చేయడం శుభసూచికమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో సాలా బాద్ బుజ్జి, వైసీపీ యు వ నాయకులు సాలాబాద్ బుజ్జి, ఎర్రబాబు లక్ష్మీనారా యణరెడ్డి, శివాలయం ధర్మకర్త మహేశ్వరయ్య, వంటమాస్టర్ రమణ, పాల్గొన్నారు.

డివిజన్ జాయింట్ సెక్రటరీకి సన్మానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగ సంఘం బద్వేల్ డివిజన్ సంబంధించి జాయింట్ సెక్రటరీగా బ్రహ్మంగారి మఠం మండలం జూనియర్ అసిస్టెంట్ బొల్లు సుజనేంద్ర ఎన్నికైనందుకు ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ బొల్లు సుజనేంద్ర మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు లంక మల్లేశ్వర్ రెడ్డి వారికి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి మరియు బద్వేల్ డివిజన్ అధ్యక్షులు శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డివిజన్ పరిధిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శివమల్లేశ్వరప్ప, ఏఓ మల్లికార్జున రావు, ఈఓపీఆర్డి జాన్కెనడి, ఆఫీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వైకాపా నాయకులు జోగయ్య పాల్గొన్నారు.

పెండింగ్ గృహాల పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా జగనన్నా సంపూర్ణ గృహాలను వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండ లంలో గ్రామాల వారీగా జగనన్నా సంపూర్ణ గృహాలను వేగవంతం చేయాలని మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బ్రహ్మంగారి మఠం మండలం లో ఉన్న గ్రామాలలో జగనన్నా సంపూర్ణ గృహాలు వెనుకంజలో ఉన్నాయని, పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి జగనన్నా పాలవెలుపు సర్వే వివరాలు పూర్తిచేయాలని, జగనన్నా గృహాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని వాళ్ల ఆదేశాలను మండల స్థాయి అధికారులకు జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. హౌసింగ్ అధికారి నాగజ్యోతి మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాల వారీ గా జగనన్నా సంపూర్ణ గృహాలు వేగవతం చేసే విధంగా చూడాలని ఇచ్చిన గడువు లోపల పూర్తిచేసి మార్చి చివరి నాటికి పూర్తి చేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి జాన్కెనడి, పంచాయతీ కార్య దర్శులు, హౌసింగ్ వర్క్ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే సీఎం లక్ష్యమని 4వ విడత జగనన్న వైఎస్సార్ ఆసరా మహిళలకు ఆర్థిక సాధికారత మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,రాష్ట్ర ఏపీ టూరిజం డైరెక్టర్,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు యర్రపురెడ్డి అజంత రాణిలు పేర్కొన్నారు. సోమవారం సుండుపల్లి మండలంలోని ఎంసిఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నాలుగో విడత జగనన్న వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారత కోసమే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఎంతో కృషి

చేస్తున్నారని, అందులో భాగంగానే ఆసరా కింద. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ అమలు చేసి నట్లు తెలిపారు.అక్కా, చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, సీఎం ఆసరాగా నిలబడ్డారని. మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కుంటే కుటుంబానికి ఆసరాగా ఉంటున్నారని అన్ని రంగా లలో అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వంనుండి మంజూరైన నిధులను చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రాజమ్మ, జడ్పీటీసీ ఇస్మాయిల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు సింగల్ విండో అధ్యక్షుడు బలరాం రాజు, వైయస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ లో అంకిత భావం తో పనిచేస్తామని నాపై నమ్మకం ఉంచి తెలుగుదేశం పార్టీ కడప పార్ల మెంట్ ముదిరాజ్ సాధికారిక కమిటీ లో కడప నగరం నుంచి నాకు స్థానం కల్పించి నందుకు తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇన్చార్జ్ ఎంఎల్ఏ అభ్యర్థి మాధవి రెడ్డి కి, పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి కి కృతజ్ఞత లు తెలుపుతున్న అన్నారు. తెలుగుదేశం పార్టీలో మాకిచ్చిన బాధ్యతను ఒక సైనికుడిలా పని చేస్తానని తెలిపారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు ఆంధ్రప్రదేశ్లో యువ కులం పాదయాత్రలో ఎన్నో సమస్యలు తెలుసుకుంటూ పార్టీ కోసం అహర్ని శలు కృషి చేసిన నారా లోకేష్ ఆశయా లు ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

రైల్వేఅండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం బొజ్జావారిపల్లి గ్రామపంచా యతీలోని బంగ్లామిట్ట సమీపంలో 6 కోట్ల రూపాయలతో రైల్వేఅండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం సోమవారం మధ్యా హ్నం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వేఅండర్ బ్రిడ్జి సౌకర్యం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి కేంద్ర రైల్వేశాఖ మంత్రి దృష్టికి తీసుకుపోయి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పం చులు మావిళ్ల సుబ్బయ్య, నాయని హరికృష్ణారెడ్డి, కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ దాడిశెట్టి సిద్ధూ, మాజీ సర్పంచ్ మావిళ్ల సుబ్ర మణ్యం, బాబుల్రెడ్డి, పంచాయితీ సెక్రటరీ అనిత వైసిపి పార్టీ నాయకు లు, కార్యకర్తలు, రైల్వే అధికారులు టిటిఐ చెన్నయ్య, పర్సనల్ ఒఎస్ ప్రమోద్, జెఇ శిద్దయ్య, సి ఎస్ఐ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.